RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ Nizamabad | సంపుటి : 03 Vol: 03 | సంచిక : 52 Vol: 52 | మార్చి 10 మంగళవారం 2026 March 10 Tuesday 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి Editor : rachamallu madhavi | పేజీలు 08 Pages 08 | వెల : రూ. 6.00 Cost: Rs 6.00 |
|---|---|---|---|---|---|---|

ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌కు పుతిన్ అభినందనలు

- అండగా ఉంటామని రష్యా హామీ

2

# రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలే పునాది



## రిట్రీట్-2026’ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జన సంఘర్షణ**

తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించిన ‘పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్–2026’ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలే పునాది అని, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం మారుతోందని, ముఖ్యంగా సైబర్ క్రైమ్ మరియు నార్కోటిక్స్ వంటి సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసు వ్యవస్థ కూడా తన పనితీరును అప్‌గ్రేడ్ చేసుకోవాలని సూచించారు. గతంలో తీవ్రవాదాన్ని అరికట్టేందుకు గ్రేహౌండ్స్, ఆక్టోపస్ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లే, ప్రస్తుత సాంకేతిక నేరాలను

➤ మిగతా 2వ పేజిలో..

# రైతుబంధు ఆపి.. ‘రాహుల్ బంధు’ స్టార్ట్

## సీఎం రేవంత్‌పై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు



**రాజన్న సిరిసిల్ల జన సంఘర్షణ**

రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో

➤ మిగతా 2వ పేజిలో..

# పసిడి తగ్గుముఖం

## భారీగా పడిపోయిన వెండి ధర




**న్యూఢిల్లీ జన సంఘర్షణ**

అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న ఆర్థిక అనిశ్చితి ప్రభావంతో గత కొద్ది రోజులుగా పెరుగుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు సోమవారం భారీగా తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా వెండి ధరలు కేజీకి సుమారు రూ.5,000 మేర పతనమవ్వడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ.1,960 తగ్గి రూ.1,61,680 వద్ద ట్రేడ్ అవుతుండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,800 తగ్గి రూ.1,48,200కు చేరుకుంది. వెండి ధర కూడా ఇదే బాటలో పయనిస్తూ ఢిల్లీలో కిలో రూ.2.80 లక్షలకు, హైదరాబాద్‌లో రూ.2.90 లక్షలకు దిగివచ్చింది. గ్లోబల్ మార్కెట్లలో డాలర్ బలోపేతం కావడం, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వంటి కారణాలతో పసిడి ధరల్లో ఈ స్వల్ప ఉపశమనం

➤ మిగతా 2వ పేజిలో..

# రాజ్యసభకు ఇద్దరు ఏకగ్రీవం

## ధృవీకరణ పత్రాల అందజేత

**హైదరాబాద్ జన సంఘర్షణ**

తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థులు వేం నరేందర్ రెడ్డి మరియు అభిషేక్ మను సింఘ్వీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి సోమవారం అధికారిక ప్రకటన చేస్తూ, ఎన్నికకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను అందజేశారు. వేం నరేందర్ రెడ్డి అసెంబ్లీ కార్యాలయానికి వచ్చి స్వయంగా పత్రాన్ని స్వీకరించగా, అభిషేక్ మను సింఘ్వీ తరఫున అడ్వకేట్ సుందర్ చౌహాన్ దీనిని అందుకున్నారు. ఏప్రిల్‌లో పలువురు

➤ మిగతా 2వ పేజిలో..

# చమురు సెగ

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

## భారీ నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబై జన సంఘర్షణ**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు ఆకాశాన్నంటుతుండటం దేశీయ స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. బ్రెంట్ క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కును దాటడంతో, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద చమురు దిగుమతిదారు అయిన భారత్‌పై ఆ

➤ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలే పునాది

**మొదటిపేజీ తరువాయి..** ఎదుర్కోవడానికి నిపుణులైన అధికారులను నియమించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, బెంగళూరు, ముంబైలలో ఎదురవుతున్న కాలుష్యం, ట్రాఫిక్, వరదల వంటి సమస్యల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని, హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా ఉంచేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కోరారు. పోలీస్ శాఖలో సిబ్బంది పోస్టింగులు కేవలం వారి పనితీరు ఆధారంగానే ఉంటాయని, ఈ శాఖలో 'ఆటో మోడ్' పద్ధతిలో పనిచేయడం సమాజానికి ప్రమాదకరమని హెచ్చరించారు. జనాభా ప్రాతిపదికన సిబ్బంది రేషనలైజేషన్ చేపట్టాలని, వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసుల సమస్యలు మరియు వివిధ ప్రతిపాదనలపై విశ్లేషణ చేయడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని, వారి నివేదిక ఆధారంగా అవసరమైన చట్టాలు మరియు నిధులను కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి ఏటా డిసెంబర్ మాసంలోనే ఇలాంటి రిట్రీట్ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని, తద్వారా బడ్జెట్ ప్రవేశపెట్టకముందే పోలీస్ శాఖ అవసరాలను గుర్తించి నిధులు కేటాయించడానికి వీలవుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## రాజ్యసభకు ఇద్దరు ఏకగ్రీవం

**మొదటిపేజీ తరువాయి..** విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ ప్రక్రియ ముగిసింది. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన సాయి అనే వ్యక్తి దరఖాస్తులో పదిమంది ఎమ్మెల్యేల మద్దతు సంతకాలు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి దానిని తిరస్కరించారు. వేరే అభ్యర్థులెవరూ బరిలో లేకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక లాంఛనమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన రాజ్యసభ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## చమురు సెగ కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

**మొదటిపేజీ తరువాయి..** భారం పడుతుందన్న ఆందోళన మదుపర్లలో నెలకొంది. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్ల ఒత్తిడి, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి విలువ చారిత్రాత్మక కనిష్టానికి (92.32) పడిపోవడం మార్కెట్లను మరింత కుంగదీశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సోమవారం ఉదయం ట్రేడింగ్ ప్రారంభం నుండే సెన్సెక్స్ సుమారు 2000 పాయింట్ల నష్టంతో మొదలై, ఆ తర్వాత మరిన్ని పాయింట్లు కోల్పోయి 77,000 దిగువకు పడిపోయింది. నిఫ్టీ కూడా 2.5 శాతానికి పైగా నష్టపోయి 24,000 మార్కు కిందకు చేరింది. బ్యాంక్ నిఫ్టీ, మిడ్ క్యాప్ ఇండెక్స్‌లు కూడా భారీ పతనాన్ని మూటగట్టుకున్నాయి. కోల్ ఇండియా వంటి కొన్ని షేర్లు మినహా ఎస్‌బీఐ, హెచ్‌పీసీఎల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ వంటి కీలక సంస్థల షేర్లు నష్టాల బాట పట్టాయి. చమురు ధరల పెరుగుదల మరియు కరెన్సీ పతనం ఇన్వెస్టర్ల సంపదను భారీగా ఆవిరి చేశాయి.

## పసిడి తగ్గుముఖం

**మొదటిపేజీ తరువాయి..** లభించిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి కాబట్టి కొనుగోలుదారులు స్థానిక మార్కెట్ ధరలను మరోసారి సరిచూసుకోవాలని సూచిస్తున్నారు.

## రైతుబంధు ఆపి.. 'రాహుల్ బంధు' స్టార్ట్

**మొదటిపేజీ తరువాయి..** విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని నిలిపివేసి, కొత్తగా 'రాహుల్ బంధు' పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు కప్పం కడుతూ ముఖ్యమంత్రి తన పదవిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇళ్లను కూల్చడమేనా అని ప్రశ్నించిన కేటీఆర్, మూడో పంటకు కూడా రైతుబంధు అందడం లేదని మండిపడ్డారు. రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉంటే లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ పనులు ఎలా చేపడతారని, ఆ నిధులను రైతుబంధుకు ఎందుకు కేటాయించరని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వికలాంగుల ఇళ్లను సైతం నిర్దాక్షిణ్యంగా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ముఖ్యమంత్రి మరియు ఆయన సోదరుడి ఇళ్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలు వెయ్యి రోజులవుతున్నా అమలు కావడం లేదని, ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, రైతులకు బోనస్, మహిళలకు నెలకు రూ. 2,500 వంటి హామీలు ఏమయ్యాయని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

## ఢిల్లీ అల్లర్ల కేసు

### షర్జీల్ ఇమామ్‌కు 10 రోజుల తాత్కాలిక బెయిలు

**న్యూఢిల్లీ, మార్చి 9 :** దేశ రాజధానిలో 2020లో చోటుచేసుకున్న అల్లర్ల కేసులో నిందితునిగా ఉన్న షర్జీల్ ఇమామ్‌కు ఢిల్లీకోర్టు 10 రోజుల తాత్కాలిక బెయిలు మంజూరు చేసింది. తన సోదరుడి వివాహానికి హాజరయ్యేందుకు, అస్వస్థతతో ఉన్న తల్లిని చూసేందుకు కోర్టు ఈ ఉపశమనం కల్పించింది. ఈనెలలో తన సోదరుడి వివాహం ఉన్నందున ఆరు వారాల పాటు తనకు తాత్కాలిక బెయిలు మంజూరు చేయాలని ఇమామ్ కోర్టును కోరారు. దీనిపై అదనపు సెన్షన్స్ న్యాయమూర్తి సమీర్ బాజ్‌పేయి విచారణ చేపట్టారు. అనంతరం మార్చి 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ తాత్కాలిక బెయిలు మంజూరు చేశారు. ఈ ఏడాది జనవరిలో తనకు రెగ్యులర్ బెయిలు మంజూరు చేయాలని కోరుతూ ఇమామ్ చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆయనతో పాటు స్టూడెంట్ యాక్టివిస్ట్ ఉమర్ ఖలీద్‌కు బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది.

## ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌కు పుతిన్ అభినందనలు

### అండగా ఉంటామని రష్యా హామీ

**టెహ్రాన్**

ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన అయతొల్లా మొజ్తాబా ఖమేనీకి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు మరణించిన క్లిష్ట పరిస్థితుల్లో, ఇరాన్‌కు రష్యా పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని పుతిన్ సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మొజ్తాబా తన తండ్రి వారసత్వాన్ని గౌరవప్రదంగా కొనసాగిస్తారని, యుద్ధం వంటి తీవ్ర సవాళ్లు ఎదురవుతున్న ఈ సమయంలో ఇరాన్ ప్రజలను ఏకతాటిపైకి తెస్తారని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. మొజ్తాబా ఎన్నికను అమెరికా వంటి దేశాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ, రష్యా మాత్రం ఇరాన్‌ను ఒక నమ్మకమైన భాగస్వామిగా అభివర్ణిస్తూ తన సంఘీభావం ప్రకటించింది. ఇటీవల ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో ఫోన్‌లో మాట్లాడిన పుతిన్, ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ సంతాపం తెలిపారు. 56 ఏళ్ల మొజ్తాబా ఖమేనీ నియామకంపై అటు ఇరాన్ విప్లవ దళాలు విధేయత ప్రకటించగా, ఇరాన్ అంతటా ఆయన మద్దతుదారులు సంబరాలు జరుపుకుంటున్నారు.

## ఈశాన్య రాష్ట్రాల్లో దాడులు ఆందోళనకరం

### అరుణాచల్ బీజేపీ ఎంపీ తపిర్ గావో

**న్యూఢిల్లీ,మార్చి 9 :** ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీ సురక్షితం కాదని బీజేపీ ఎంపీ అన్నారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు బీజేపీ ప్రభుత్వం ఉన్న దేశ రాజధానిలో ఈశాన్య ప్రజలపై జరుగుతున్న దాడులపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎంపీ తపిర్ గావో సోమవారం పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో ఈశాన్య రాష్ట్రాల ప్రజల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజలపై జాతి వివక్షత చూపడంతోపాటు దాడుల సంఘటనలు కొనసాగుతున్నాయని తెలిపారు. 'ఢిల్లీలోనే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మెట్రోపాలిటన్ నగరాల్లో కూడా ఈశాన్య ప్రాంతాల ప్రజలు జాతి వివక్ష, దాడులు, హత్యలను ఎదుర్కొంటున్నారు' అని అన్నారు. కాగా, ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతామని బీజేపీ ఎంపీ తపిర్ గావో తెలిపారు. తమ ప్రాంతం పౌరులను రక్షించడానికి బలమైన చట్టపరమైన చట్రాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతామని చెప్పారు. కేంద్ర హోంమంత్రిని కూడా ప్రతినిధి బృందం కలుస్తుందని అన్నారు. ఈశాన్య ప్రాంతాల ప్రజలపై వివక్ష, హింసను నివారించడానికి అట్రాసిటీ చట్టం లాంటి చట్టాన్ని తీసుకురావడాన్ని కేంద్రం పరిగణించాలని ఆయన సూచించారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### బాణాసంచా తయారీ కేంద్రాలకు హెచ్చరిక

**కాకినాడ, మార్చి 9 :** వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో ఇటీవల పేలుడు సంభవించిన నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చర్యలు తీసుకుంటున్నారు. బాణసంచా తయారీలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ డీకే బాలాజీ.. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో కలిసి కృత్తివెన్ను మండలంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమతులు లేకుండా బాణసంచా తయారీ కేంద్రాలు నిర్వహించినా, అనుమతులు ఉన్నప్పటికీ.. తయారీలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాలాజీ హెచ్చరించారు. సోమవారం కృత్తివెన్ను మండలంలోని పలు బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాల్లో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, రెవెన్యూ, అగ్నిమాపక సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు చేశారు. మండలంలోని పడతడిక, చినగొల్లపాలెం, నిడమర్రు గ్రామాల్లో బాణసంచా తయారీ కేంద్రాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. తయారీ కేంద్రాలకు లైసెన్సులు,, ÷ర్ సేఫ్టీ ఎక్విప్‌మెంట్, నిల్వ చేసేందుకు పరిమితులు ఉన్నాయో లేదో ఆరా తీశారు. శిక్షణ పొందిన వ్యక్తులే పని చేస్తున్నారా, బాల కార్మికులు ఉన్నారా? తదితర వివరాలను తెలుసుకున్నారు. భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నారా.. లేదా.. తెలుసుకున్నారు. కూలీల భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించేది లేదని.. చిన్నారులతో ఎట్టి పరిస్థితుల్లో పని చేయించొద్దని హెచ్చరించారు.

## భారతీయులను రప్పించే ప్రక్రియ కొనసాగుతోంది: కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 9 :** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించే పక్రియ కొనసాగుతోందని పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పలు చోట్ల నుంచి 50 విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. గత 2 రోజుల్లో 100 సర్వీసుల్లో ప్రయాణికులను తరలించినట్లు వెల్లడించింది. దుబాయ్, అబుదాబి, రస్ అల్ ఖైమా, ఫుజైరా, మస్కట్, జెడ్డాల నుంచి విమానాలు సురక్షితంగా నడిచాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా విమానాశ్రయాల్లో పరిస్థితులు, సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా విమానాలు నడుస్తున్నట్లు పేర్కొంది. టికెట్ ధరలు సహేతుకంగా ఉండేలా విమాన ఛార్జీలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ వెల్లడించింది.

## యువత ఆధునిక నైపుణ్యాలు పెంచుకోవాలి: కలెక్టర్

**హనుమకొండ,మార్చి 9 :** మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతలో ఆధునిక నైపుణ్యాలు పెంపొందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు.
సోమవారం ములుగురోడ్డులోని వరంగల్ ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించే ఆరు అధునాతన కోర్సుల ఉచిత శిక్షణ కార్యక్రమాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. డిగ్రీలు ఉంటే సరిపోదని ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు ఉంటేనే ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలబడగలరన్నారు. ఐటీఐలలో నూతనంగా తీసుకువచ్చిన అధునాతన కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ మంగునూరి చందర్ మాట్లాడుతూ అధునాతన కోర్సులలో ఉచిత శిక్షణ కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థులు ములుగురోడ్‌లో ఉన్న వరంగల్ ప్రభుత్వ ఐటీఐ కార్యాలయంలో నేరుగా సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హనుమకొండ ఐటీఐ ప్రిన్సిపల్ సక్రు, కాజీపేట ఐటీఐ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, కార్యాలయాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీలకు అనుగుణంగా నైపుణ్యాలు

### 99 రోజుల ప్రణాళికలో ఐటీఐలో ఆధునిక కోర్సులు

### కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్,మార్చి 9 :** తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లో నూతన స్వల్పకాలిక కోర్సులను రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎన్‌సీ మెషిన్ ఆపరేషన్, రోబోటిక్స్, ఈవీ టెక్నాలజీ, ప్రొడక్ట్ డిజైనింగ్ వంటి ఆధునిక కోర్సులను ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువతకు ఆధునిక నైపుణ్యాలు పెంచి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, అధికారులు, ట్రైనర్లు పాల్గొన్నారు. ఏటీసీ మరియు ఐటీఐ విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు.
సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. ఈ ప్రణాళికలో తీసుకున్న నిర్ణయాలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు కలిగిన యువత అందుబాటులో లేరని అనేక పరిశ్రమలు చెబుతున్నాయని, అందుకే ఇండస్ట్రీలకు అవసరమైన స్కిల్ సెట్స్‌ను విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏటీసీలు, ఐటీఐలు భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో కూడిన శిక్షణ పొందిన నిపుణులను తయారు చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ,÷శిటి ప్రపంచంలో ఒక్క నైపుణ్యం సరిపోదని, యువత మల్టీ స్కిల్డ్ ఉంటేనే అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ఏటీసీల నుంచి బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణా విధానం ఉండాలని ప్రిన్సిపాల్స్‌కు సూచిస్తున్నామని చెప్పారు. ÷-రామీణ ప్రాంతాల్లో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన కోర్సులను త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచంతో పోలిస్తే వ్యవసాయ రంగంలో మన ఉత్పాదకత తక్కువగా ఉన్నందున అగ్రి అలైడ్ సెక్టార్‌లో నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ÷ఖనోమ్ వ్యాలీ ప్రాంతంలోని పరిశ్రమల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అక్కడి పరిశ్రమలకు అవసరమైన కోర్సులను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. ÷ుద్యార్థులు జీవితంలో విజయాన్ని సాధించాలంటే క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తి ఉండాలని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. దేవిధంగా టామ్‌కామ్ ద్వారా విద్యార్థులకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా శిక్షణ అందిస్తున్నామని, విదేశాల్లో మెరుగైన వేతనాలతో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఏటీసీల నుంచి ఇప్పటికే పలువురు విద్యార్థులు ఉద్యోగాల్లో చేరుతున్నారని, భవిష్యత్తులో జిల్లాల వారీగా జాబ్ మేళాలు కూడా నిర్వహించనున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎన్నిక రద్దు


### బిజెపి అభ్యర్థిని విజేతగా ప్రకటన

**భోపాల్, మార్చి 9 :** ఉప ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎన్నికను హైకోర్టు రద్దు చేసింది. తర్వాత స్థానంలో నిలిచిన బీజేపీ నేతను విజేతగా ప్రకటించింది. అయితే ఈ తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేసేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేకు వారం గడువు ఇచ్చింది. మధ్యప్రదేశ్‌లోని విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానానికి గత ఏడాది జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ముఖేష్ మల్హోత్రా గెలిచారు. ఆ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆయన ఎన్నికయ్యారు. నామినేషన్ సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో క్రిమినల్ కేసుల గురించి కీలకమైన సమాచారాన్ని ముఖేష్ మల్హోత్రా దాచిపెట్టినట్లు బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రి రాంనివాస్ రావత్ ఆరోపించారు. మధ్యప్రదేశ్ హైకోర్టు గ్వాలియర్ బెంచ్‌ను ఆయన ఆశ్రయించారు. మరోవైపు ఈ పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. ముఖేష్ మల్హోత్రా తన నామినేషన్ అఫిడవిట్‌లో నాలుగు క్రిమినల్ కేసుల పూర్తి వివరాలను అందించడంలో విఫలమయ్యారని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఆయన ఎన్నికను రద్దు చేసింది. తర్వాత స్థానంలో నిలిచిన బీజేపీ నేత రాంనివాస్ రావత్‌ను విజేతగా ప్రకటించింది. అయితే ఈ తీర్పును ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేసేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే ముఖేష్ మల్హోత్రాకు కోర్టు వారం గడువు ఇచ్చింది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



# అనసూయ చేసిన కృషి మరువలేనిది





❑ ఎమ్మెల్యే జారె

09.03.2026 ,జన సంఘర్షణ భద్రాది కొత్తగూడెం జిల్లా

అశ్వారావుపేటలో సేవా కార్యక్రమాలతో విశేష గుర్తింపు పొందిన అమ్మ సేవాసదనం వ్యవస్థాపకురాలు కూరపాటి అనసూయ ఇటీవల అకాలమరణం చెందడం ఎంతో దురదృష్టకరమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. ఈరోజు నిర్వహించిన వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని అనసూయ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అనసూయ జీవితాంతం సేవా భావంతో పనిచేశారని ముఖ్యంగా అవసరంలో ఉన్న అభాగ్యులను చేరదీసి వారికి అన్ని విధాల సహాయం చేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. సమాజ సేవలో ఆమె చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని ఆమె చూపిన మార్గాన్ని అందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా అనసూయ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలకు వైద్య పరీక్షలు

లింగంపేట్: మార్చ్ 09(జన సంఘర్షణ)



ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ ఎంతో మేలు చేస్తుందని వైద్యురాలు సవిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని భవితా సెంటర్ లో మండల పరిధిలోని ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వివిధ రకాల శారీరక వైకల్యం ఉన్నవారికి ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దివ్యాంగ బాల, బాలికలకు భవిత కేంద్రంలో నిర్వహించే ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం చిన్నారుల తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతిరోజు ఫిజియోథెరపీ చేయడం వల్ల చిన్నారులలో వైకల్యం తగ్గుతుందన్నారు. ఇంటి వద్ద ఉదయం సాయంత్రం పిల్లలకు వ్యాయామం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తేజ, మణికంఠ, లాల్, వినయ్, సిద్దు ఐఈఆర్సి అశ్విని, ఎంఐఎస్ స్వప్న, సిజివి హేమలత ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి ఉపాధ్యాయుడు తమ వృత్తిని సంతోషంగా నిర్వర్తించాలి..

❑ మండల విద్యా అధికారి అంజల్ రెడ్డి

లింగంపేట్: మార్చ్ 09 (జనసంఘర్షణ)

ప్రతి ఉపాధ్యాయుడు తమ వృత్తిని సంతోషంగా నిర్వర్తిస్తూ విద్యార్థులకు ప్రేమతో విద్యాబోధన చేయాలని మండల విద్యాధికారి అంజిల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రాథమిక, ప్రాథమికోన్న స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను నమ్మి పాఠశాలకు పంపుతున్నందున పూర్తి బాధ్యతగా విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రతీ విద్యార్థికి మినిమం సామర్థ్యాలు చదవడం, రాయడంతో పాటు చతుర్విద ప్రక్రియలు రావాలన్నారు. బహుళ తరగతి బోధనలో విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన జరగాలని వెల్లడించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. మండల విద్యా వనరుల కేంద్రానికి సరైన సమయానికి రిపోర్టులు పంపాలని ఆదేశించారు. అలాగే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో బాగంగా పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. వంట గది, తాగునీరు, పరిసరాలు, వాష్బసిన్, టాయిలేట్స్ అన్నీ శు భ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రతీ రోజు మధ్యాహ్న బోజనం, ఎస్ఆర్ఎస్ హాజరు తప్పనిసరి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అనంతరం ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించినందుకు మండల



విద్యాధికారిని ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మాణించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాంప్లెక్స్ కార్యదర్శులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఎమ్మార్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతంపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్..

మార్చ్ 08( జనసంఘర్షణ)




భిక్కనూరు: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని అంతంపల్లి గ్రామాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి పల్లె ప్రకృతి, ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. అంతంపల్లి గ్రామంలోని పల్లె పకృతి వనాన్ని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించి, బిల్లుల చెల్లింపులు ఎలాంటి జాప్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్ల కొండ మంజుల సంజీవరెడ్డి,మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల విద్యాధికారి రాజ్ గంగారెడ్డి, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రాణాలికలో భాగంగా ఆరోగ్య శిబిరం..

మార్చ్ 08 (జనసంఘర్షణ)

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజున యాక్షన్ ప్లాన్ లో 6 తేదీ నుండి 16 తేదీ వరకు చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో సోమవారం బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో బీర్కూర్ మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీలేఖ, బీర్కూరు గ్రామ సర్పంచ్ ధర్మ తేజ, సి హెచ్ ఓ రవీందర్ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు ఆరోగ్య శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్ స్త్రీ వ్యాధి నిపుణులు, ఆర్థోపెడిక్, దంత వైద్యనీపుణులు, కంటికి సంబంధించిన వైద్య చికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ



ఆరోగ్య శిబిరంలో మొత్తం 229 మంది రోగులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపించడం జరిగిందన్నారు. ఈ చికిత్సలో 25 మంది రోగులకు బాన్సువాడ కామారెడ్డి నిజామాబాద్ పంపించడం జరిగిందన్నారు. దీనితోపాటు 39 మందికి ల్యాప్ టెస్ట్లు చేయడం జరిగింది అని అన్నారు. ఈ శిబిరంలో ముందస్తుగా బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగి ధర్మతేజ రిబ్బన్ కటింగ్ తో ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ మస్కూరి రమాదేవి, పీడియాటిక్ డాక్టర్ ధరావత్ దేవేందర్, ఆర్థోపెడిక్ డాక్టర్ నిఖిల్, ఆప్థోమాలాజీ డాక్టర్ కటారి రమ్య, డెంటల్ వైద్య నిపుణులు డాక్టర్ అఖిల్ పల్లెపాటి, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు డాక్టర్ శబరి సంతోష్, ఏఎన్ఎంలు ఉమాదేవి, నాగమణి, సునీత బొంత సుశీల, విట్టల్ ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్‌కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘన సత్కారం..



మార్చ్ 09( జన సంఘర్షణ)


నిజాంసాగర్ మండలంలోని మంగళూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు కలిసి కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్‌ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఆయన నాయకత్వాన్ని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.


# నిరుపేద కుటుంబానికి భరోసాగా నిలిచిన పోచారం శ్రీనివాసరెడ్డి

❑ రూ 4 లక్షల ఎల్ ఓ సి అందజేత

రుద్రూర్:మార్చి09( జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రం అక్బర్ నగర్ గ్రామానికి చెందిన కత్తి గంగారాం అనే యువకుడు రుద్రూర్ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదరాలికి బాన్సువాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి అండగా నిలిచారు. రుద్రూర్ మండల కేంద్రానికి చెందిన కుర్లేం గంగమణి గత కొద్దికాలంగా గుండె సంబంధిత వ్యాధి తో బాధ పడుతుంది. ఆ కుటుంబం నిరుపేదది కావడంతో స్థానిక నాయకులు మాజీ విండో చైర్మన్ పత్తి రాముకి ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు తెలుపగా వెంటనే స్పందించి . ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి నిరుపేద కుటుంబానికి భరోసా ఉండాలన్న మానవత దృక్పథంతో గుండె శస్త్ర చికిత్స కోసం రూ 4 లక్షల రూపాయల ఎల్ఓసిని నిరుపేద కుటుంబానికి అందించారు. గుండె శస్త్ర చికిత్స కోసం ఎల్ఓసి నిరుపేద కుటుంబానికి అందించామని స్థానిక నాయకులు పత్తి రాము తెలిపారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్న పోచారం శ్రీనివాస్ రెడ్డికిపత్తి రాము తో పాటు కుర్లెం గంగమణి, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.2754/CMRF-LOC/2026, Dated:06-03-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS REDDY PARIGE-POCHARAM, MLA - BANSWADA, dt.:04-03-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of KURLEM GANGAMANI, W/O GANGARAM, H.No: 2-5/2, Rudrur Village, NIZAMABAD to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.4,00,000/-(Rupees Four Lakh Only) to undergo DOUBLE VALVE REPLACEMENT.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS REDDY PARIGE-POCHARAM,
MLA - BANSWADA
Copy to:
KURLEM GANGAMANI,
W/O GANGARAM,
H.No: 2-5/2, Rudrur Village, NIZAMABAD

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన..

ఎల్లారెడ్డి.మార్చ్ 09 (జనసంఘర్షణ)



అగ్ని ప్రమాదాలు జరిగితే తీసుకోవలసిన భద్రతా ఏర్పాట్లపై విద్యార్థులకు డివిజనల్ ఫారెస్ట్ అధికారి సుధాకర్ అవగాహన కల్పించారు. సోమవారం సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఇంట్లో అగ్ని భద్రత చర్యలు తదితర విషయాలు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో చేపట్టిన చర్యల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు స్టాప్, డ్రాప్ అండ్ రోల్ పద్ధతిని పాటించాలని చెప్పారు. ప్రమాదాలు జరిగిన సమయంలో భయపడవద్దని సూచించారు. సాధ్యమైనంత మేర అగ్ని వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఫైర్ అధికారి వినోద్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఫైళ్లు, ప్యాడ్లు, పంపిణీ చేసిన పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి



వర్ని: మార్చి09( జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రం జాకోర గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బట్టలు పంపిణీ చేశారు. డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ నేను కూడా ఈ పాఠశాలలోనే చదువుకోవడం జరిగిందని, ఈ మధ్యనే గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ పట్టా పొందానని, తన వంతుగా తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో త్వరలో పరీక్షలు రాసే పదవ తరగతి 17 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ ఫైళ్లు, ప్యాడ్ లు,పెన్నులు ఇవ్వడం జరిగింది. కష్టపడితే సాధ్యం కానిది లేదని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాళ్ళు చాలా మంది ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని ఇక్కడ చదివే విద్యార్థులు మంచిగా చదువుకొని ఈ పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరడమైనది. ప్రధానోపాధ్యాయులు ఆలిం మాట్లాడుతూ మన పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి డాక్టర్ రాజారెడ్డి ఉన్నత చదువులు చదివి ఈ సహాయం చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థి డా:రాజారెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, మాజీ ఎంపీటీసీ కళాల్ గిరి కామారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నియమారి రఘు, శివకుమార్, అవేజ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ




రుద్రూర్: మార్చి09( జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, అంబం మోడల్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ సహకారంతో బుధవారం పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండూరు ప్రశాంత్ గౌడ్, నాయకులు కటికే రామ్ రాజ్, పుల్లెల మోహన్ రావు,మార్కెలి ప్రకాష్ పటేల్. వెంకటేష్, బోజిగొండ అనిల్, కుమ్మరి గణేష్, వడ్ల సాయినాథ్, అంబం గ్రామ సర్పంచ్ కుర్లెపు గంగాధర్, ఉప సర్పంచ్ రేపల్లి సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ మండల్ తహసిల్దార్‌గా రంజిత్ బాధ్యతల స్వీకరణ

పోతంగల్ మార్చ్ 9.( జనసంఘర్షణ )




పోతంగల్ మండల నూతన తహసిల్దార్‌గా రంజిత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ ఇప్పటివరకు ఇన్చార్జిగా ఉన్న గంగాధర్ స్థానంలో ఆయన నియమితులయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. కార్యాలయంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## ఎస్ఆర్ఎన్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా..

మార్చ్ 09( జన సంఘర్షణ)



బాన్సువాడ (ఎస్ఆర్ఎన్‌కె) ప్రభుత్వ డిగ్రీ. పీజీ కళాశాలలో రేపు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ తెలిపారు. టాస్క్, ఐక్యూఏసీ, ప్లేస్మెంట్ సెల్, టీఎస్‌కేసీ, ముత్తూట్ ఫైనాన్స్ సంయుక్త ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తృతీయ సంవత్సరం చదువుతున్న 2020 నుంచి 2025 మధ్య డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు.

## యువకుడు తప్పిపోయాడు

❑ కేసు నమోదు కోటగిరి ఎస్సై సునీల్



కోటగిరి. మార్చ్ 9( జనసంఘర్షణ )
నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం లోని కొత్తపల్లిలో యువకుడు అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన పుప్పల సాయిలు (27) అనే యువకుడు హోటల్ వరకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటిలో నుంచి బయటకు వెళ్ళాడు. కానీ సమయం దాటుతున్న తిరిగి రాలేదు దీంతో గ్రామంలో ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు దీంతో స్థానిక కోటగిరి పోలీస్ స్టేషన్లో అదృశ్యమైన వ్యక్తి యొక్క తండ్రి పుప్పల ఓడ్డెయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సునీల్ తెలిపారు.

## కోటగిరి నూతన బస్టాండ్‌కు భూమి పూజ చేసిన కోటగిరి సర్పంచ్ బర్ల మధు

కోటగిరి, మార్చ్ 9. ( జన సంఘర్షణ )



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ కొరకు భూమి పూజ గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు కావడంతో నిర్మాణం పనులు తొందరగా పూర్తిచేసి ప్రజలకు అందిస్తానని ఆయన అన్నారు. బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కులకర్ణి అనిల్, కొట్ట మనోహర్, వార్డ్ మెంబర్లు గూడు వహీద్, పాల గంగారం, అస్కుల గంగారం, అస్కుల విజయ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సమస్యలు పరిష్కరించండి...

❑ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి...

హైదరాబాద్సిటీ బ్యూరో మార్చ్ 9( జనసంఘర్షణ )
హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థకు సంబంధించిన పలు ముఖ్య సమస్యలపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కరణ్, ఐఏఎస్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పొట్లూరి పద్మజ కమిషనర్‌ని కలుసుకుని సంస్థకు సంబంధించిన పలు కీలక అంశాలను వివరించారు. హైదరాబాద్ నగర గ్రంథాలయానికి నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే పూర్తయిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇందిరమ్మ కాంటీన్ ఆధ్వర్యంలో ఐదు రూపాయల మిల్లెట్స్ క్యాంటీన్‌ను గ్రంథాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని కోరారు.ఇటీవల ప్రారంభించిన చాచా నెహ్రూ పార్క్ గ్రంథాలయంను అధికారికంగా హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థకు హ్యాండ్ ఓవర్ చేయాలని కూడా వినతిపత్రంలో ప్రస్తావించారు. అంతేకాకుండా నగర గ్రంథాలయ సంస్థకు రావలసిన సెస్స మంజూరు చేయాలని పెండింగ్లో బిల్స్ సంబంధించిన చెక్కును కూడా త్వరితగతిన మంజూరు చేయాలని కమిషనర్‌ని అభ్యర్థించారు. అదేవిధంగా హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ పరిధిలో నిర్మాణంలో ఉన్న పలు గ్రంథాలయ భవనాలకు సంబంధించిన బిల్లులను వెంటనే విడుదల చేసి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆ భవనాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మరమ్మతులు జరుగుతున్న గ్రంథాలయ భవనాలకు సంబంధించిన బిల్లులను కూడా త్వరగా విడుదల చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కమిషనర్ ఆర్.వి. కరణ్ సానుకూలంగా స్పందిస్తూ నగర గ్రంథాలయ సంస్థకు నూతన భవన నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమిషనర్ ఇచ్చిన హామీపై హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పొట్లూరి పద్మజ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.




# ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం...

❑ కోటగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ..!

కోటగిరి, మార్చ్ 9. (జనసంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఓ తల్లి, ఇద్దరు పిల్లలతో అదృశ్యం అయినట్లు కోటగిరి పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు అందింది. లింగాపూర్ గ్రామ నివాసి వివాహిత అనే ఆమె యొక్క ఇద్దరు పిల్లలైన కుమార్తె స్నితిక (6) , కుమారుడు ప్రన్వీత్ (4) లతో కలిసి ఇంట్లో నుండి బయటకు వెళ్ళింది. తిరిగి రాలేకపోవడంతో. వారికోసం బంధువుల ఇళ్లల్లో, గ్రామాలలో గాలించినప్పటికీ ఆచూకీ తెలియకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని గాలింపు చర్యలు చేపడుతున్నారు.








## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన ఎంపీపీఎస్ ముత్తారపుకట్ట విద్యార్థులు

భద్రాద్రి కొత్తగూడెం.ఇల్లెందు ప్రతినిధి.. ( జన సంఘర్షణ)



ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కథల పోటీలలో ముత్తారపుకట్ట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. మండల స్థాయిలో జరిగిన పోటీలలో తమ ప్రతిభతో మెప్పించి ఈ నెల 10వ తేదీన మంగళవారం నిర్వహించబడనున్న జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ పోటీలలో 1వ తరగతికి చెందిన కిన్నెర రిషి వర్ధన్, 3వ తరగతికి చెందిన చింత తనుశ్రీ తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. చిన్న వయసులోనే చదువు, కథా చెప్పడం వంటి అంశాలలో నైపుణ్యం కనబరచడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.విద్యార్థుల విజయానికి పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో దోహదపడిందని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో కూడా ఈ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని గ్రామస్థులు, తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేస్తూ విజయవంతంగా రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## మార్గ మహేశ్వర స్వామి వసంతోత్సవ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



బైరెడ్డిపల్లి మార్చ్ 09 (జనసంఘర్షణ): బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల గ్రామంలో వెలసియుండు మార్గ మహేశ్వర దేవస్థాన వసంతోత్సవ పూజా కార్యక్రమాలలో పలమనేర్ శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించే ఈ ఆలయ తిరునాళ్ళల్లో చివరి రోజు నిర్వహించిన పూజల్లో ఆయన తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు సాధర స్వాగతం తెలియజేయగా ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ దేవుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని పంటలు బాగా పండి అందరూ ఆయురారోగ్యాలతో రాణించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్ గౌడ, సుబ్రహ్మణ్యం శెట్టి, సింగిల్ విండో చైర్మన్ నాగరాజు, జయప్ప, రమేష్ రెడ్డి, గోవర్ధన్ జగదీష్, విల్వనాథ్,అరుణ్, పళని, ఉపేంద్ర, తిప్పారెడ్డి, రెడ్డప్ప,దేవేంద్ర, కళ్యాణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## దండి మార్చ్ ను జయప్రదం చేయండి

పలమనేరు, మార్చ్ 09 (జనసంఘర్షణ):



మాదక ద్రవ్యాలను అరికట్టాలనే లక్ష్యంతో ఏపీటీడిసి ఆధ్వర్యంలో ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించునున్న దండి మార్చ్. 2.0 కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పిలుపునిచ్చారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో మాదక ద్రవ్యాల నివారణకు అందరూ కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యల వాడకంతో జరిగే అనర్థాలపై అందరిలో అవగాహన రావాలన్నారు. ముఖ్యంగా యువత ఈ విషయంలో నడుం బిగించి మాదకద్రవ్యాల రహిత సమాజానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఈ నెల 12న పలమనేరు పట్టణంలో జరిగే 100 మీటర్ల జాతీయ పతాక ర్యాలీ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోప్రోగ్రాం కోఆర్డినేటర్ రమణ, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ప్రమీలమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో నేడు ఉబ్బదేవర



కుప్పం, మార్చ్ 09 (జనసంఘర్షణ): కుప్పం మున్సిపాలిటీ పాతపేట బైరుగానిపల్లి ధోభి ఘాట్లో నెలకొనియుండు ప్రసన్న ఉబ్బ గంగమ్మ దేవస్థానము నందు ప్రసన్న ఉబ్బ దేవర కార్య క్రమాన్ని మంగళవారం నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు చిన్నగంగమ్మ దేవాలయంలో పూజ ప్రారంభం అవుతుందన్నారు. 10 గంటలకు గంగపూజ, మధ్యాహ్నం 12 గంటలకు ఉబ్బదేవర పూజా కార్యక్రమము పొంగళ్ళు, దీపారాధన, బాణవేడుకలు ఉంటాయన్నారు.మధ్యాహ్నం 1 గం.కు అన్నదానం, సా. 3 గం.లకు అమ్మవారి జలాధివాసం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బి. కణ్ణన్, జి. పవన్ చంద్ర, సి.వి. రవి కుమార్, జి. నరసింహులు, ఎస్. దయాకర్, టి. రంగనాథ్, ఆర్. మురళి, గోవింద, విష్ణుకుమార్, డా.విశ్వ, ఎస్. చంద్రశేఖర్, వేణుగోపాల్, కె. రాజు, టి.వి. చలపతి, ఎస్.టి. శ్రీనివాసులు, నరేష్, రత్నమ్మ రాణిలు పాల్గొన్నారు.

## కేయం పురం ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కార్వేటినగరం మార్చ్ 09 (జనసంఘర్షణ): కార్వేటినగరం మండలం కే ఎం పురం పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ.. మహిళా సాధికారతపై వారు సమాజంలో మహిళలను గౌరవిస్తున్న విధానాన్ని వివరించారు. ఏ కార్యక్రమం జరిగిన దాని వెనుక మహిళ ఉంటుందని ప్రపంచంలో మహిళల అభ్యున్నతే అభివృద్ధికి కారణమని, సమ సమాజ నిర్మాణంలో అమ్మగా చెల్లిగా అక్కగా భార్యగా సేవలందించేటువంటి మహిళ గొప్పవరమని మాతృమూర్తిగాస్త్రీ మూర్తిగా సమాజంలో వెలుగు ఉందుతుందని మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె కొనియాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జాఫర్ సుల్తానా, శోభారాణి, గీత, పుష్ప ,తదితరులు సన్మానించారు.

# రాష్ట్రంపై అప్పుల భారం మోపిన వైసీపీ

### మాజీ శాసనమండలి సభ్యులు గౌని వారి శ్రీనివాసులు




కుప్పం,మార్చ్ 09 (జనసంఘర్షణ): రాష్ట్రంపై వైసీపీ ప్రభుత్వం అప్పుల భారం మోపిందని మాజీ శాసనమండలి సభ్యులు మాజీ టిటిడి పాలక మండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు ఆరోపించారు. సోమవారం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి, ఇష్టారాజ్యంగా అప్పులు చేసింది చాలక తాను చేసిన అప్పుల బురదను కూటమి ప్రభుత్వంపై వేయాలని జగన్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.చ కాగ్ నివేదిక ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం అప్పు రూ.81,071 కోట్లని, ఈ మొత్తం అప్పు కూటమి ప్రభుత్వమే చేసినట్లు వైసీపీ పత్రిక సాక్షి దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. కాగ్ నివేదిక 2024-25 మొత్తం ఆర్థిక సంవత్సరాన్ని కవర్ చేస్తుంది. అందువల్ల, అప్పుల సంఖ్య 2024 ఏప్రిల్, మే నెలలో తీసుకున్న అప్పులు కూడా ఉంటాయన్నారు. ఏప్రిల్, మే నెలలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోనే ఉందని,2024 జూన్ నెలలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు తీసుకున్న అప్పులు 2024-25 ఆర్థిక సంవత్సరపు మొదటి రెండు నెలల్లో, గత ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు నుండి భారీ రుణాలు తీసుకుందన్నారు. కాగ్ నివేదికలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పేర్కొన్న మొత్తం అప్పు రూ.81,071 కోట్లని, ఏప్రిల్, మే నెలలో జగన్ ప్రభుత్వం రూ.27,205 కోట్లు అప్పు తెచ్చిందన్నారు. 2024 జూన్ నెల నుండి 2025 మార్చి నెలల మధ్య కూటమి ప్రభుత్వం చేసిన అప్పు రూ.53,866 కోట్లు మాత్రమే అన్నారు. వైసీపీ ప్రభుత్వం 2 నెలల్లో సుమారు 33.5 శాతం అప్పు చేసిందన్నారు. మిగతా 66.5 శాతం అప్పును 10 నెలల వ్యవధిలో కూటమి ప్రభుత్వం చేసిందన్నారు. వైసీపీ నుండి వారసత్వంగా వచ్చిన అప్పుల భారం:కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు వారసత్వంగా అప్పులు కూడా వచ్చాయన్నారు. దీని వలన ప్రభుత్వంపై అప్పుల భారం పడిందన్నారు. జగన్ చేసిన రూ.9.74 లక్షల కోట్ల అప్పులు, బకాయిలకే కూటమి ప్రభుత్వం ఏటా రూ.71,881 కోట్లు చెల్లింపులు చేసిందన్నారు. జగన్ చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికి కూటమి ప్రభుత్వం అప్పులు చేస్తుంటే వైసీపీ విష ప్రచారం చేస్తుందన్నారు.

మూలధన వ్యయ ఖర్చులు: రాష్ట్ర ప్రభుత్వం 2024 జూలై నుండి 2025 మార్చి వరకు 9 నెలలలో రూ.16,141 కోట్లను మూలధన వ్యయంపై ఖర్చు చేసింది. మొదటి మూడు నెలల్లో అంటే ఏప్రిల్, మే, జూన్ నెలల్లో వైసీపీ ప్రభుత్వం వాస్తవంగా ఏ చెల్లింపులు చేయలేదు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.40,636 కోట్ల మూలధన వ్యయ లక్ష్యాన్ని నిర్దేశించింది.ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వము తీసుకున్న చర్యలు: కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచి, పెండింగ్లో ఉన్న అప్పులను చెల్లించడంపై దృష్టి పెట్టింది. మొదటి ఏడాదిలోనే, గత ప్రభుత్వం బకాయిల్లో రూ.20 వేల కోట్లను చెల్లించింది. దీని ద్వారా నిలిచిపోయిన ఆర్థిక కార్యకలాపాలను, కాంట్రాక్టర్లు, సరఫరాదారుల, ఉద్యోగుల మధ్య విశ్వాసం పునరుద్ధరించబడింది. రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ పెట్టుబడులు తీసుకురావాలి, ఎగుమతులు పెరగాలి, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా కుదుటపడుతుందనే భావనతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. జగన్ రాష్ట్రాన్ని అప్పులపై ఆధారపడే పరిస్థితి తీసుకురాగా,నేడు రాష్ట్రం అప్పులపై కాకుండా అభివృద్ధి, ఆదాయాలపై ఆధారపడే స్థితికి చంద్రబాబు తీసుకువస్తున్నారన్నారు.

# ఎయిర్పోర్టుకు భూములు ఇచ్చిన రైతులందరినీ ఆదుకుంటాం

- 73 రైతులకు 40 కోట్లు పంపిణీ
- ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం
- ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ కుమార్





రామకుప్పం మార్చ్ 09 (జనసంఘర్షణ): ఎయిర్పోర్ట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన ప్రతి ఒక్క రైతుని అన్ని విధాల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదుకుంటాడని రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ఉ డా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని విజలాపురం పంచాయతీ గడిచిన కుప్పం గ్రామంలో ఏర్పోర్ట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సుమారు 73 మందికి 40 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ నిర్మాణంతో పరిశ్రమలు ఏర్పడి యువతకు ఉపాధి కల్పిస్తూ ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా ఎదిగేందుకు పరోక్షంగా తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఎయిర్పోర్ట్, పరిశ్రమల స్థాపనతో కుప్పం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, తక్కిన ప్రాంతాలు సైతం ప్రత్యక్షంగా పరోక్షంగా అభివృద్ధి చెందుతూ దేశంలనే కుప్పం అగ్రగామిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు భూములు ఇచ్చిన రైతులకు పలుమార్లు నగదు పంపిణీ చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి ప్రత్యక్షంగా పరోక్షంగా తెలుగుదేశం పార్టీ అండగా నిలిచి అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు త్వరలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి పార్టీ అధ్యక్షులు వెంకటరమణ, మాజీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి జిల్లా, కార్యనిర్వాహక కార్యదర్శి పట్టనారాయణ చారి, నీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌లో వ్యర్థాల శుద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ శ్రీనివాస రావు

కుప్పం, మార్చ్ 09 (జనసంఘర్షణ):



కుప్పం మున్సిపల్ పరిధిలోని దలవాయి కొత్తపల్లి ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డులో వ్యర్థాల శుద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు పరిశీలించారు. సోమవారం ఆయన ఈ పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డంపింగ్ యార్డులో వ్యర్థాల శుద్ధి కార్యక్రమం వేగంగా జరుగుతోందన్నారు. ముఖ్యంగా తడి పొడి చెత్తల నిర్వహణ అంశాలపై ప్రజలు మరింత చైతన్యవంతులు కావాలన్నారు. చెత్తాచెదారాలను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని ఆయన ప్రజలను కోరారు. చెత్తను రోడ్లపై గాని మురుగునీటి కాలువలలో గాని వేయవద్దని సూచించారు. ప్రతిరోజు మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనాలు ప్రతి ఇంటి వద్దకు వస్తున్నాయని, ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను ఆ వాహనాలలో ఇవ్వాలని కోరారు. రోడ్లపై మురుగునీటి కాలువలలో చెత్త వేయడం వల్ల దుర్వాసనను వెదజల్లి కలుషిత వాతావరణ ఏర్పడి ప్రజలు అనారోగ్యం బారిన పడాల్సి వస్తుందన్నారు. కనుక చెత్తను మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనాలలో ఇవ్వాలని కోరారు.

## ఎమ్మెల్యే అమరనాథరెడ్డి చేతుల మీదుగా తీర్థం గ్రామస్థులకు తోఫా పంపిణి



బైరెడ్డిపల్లి మార్చ్ 09 (జనసంఘర్షణ): బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామంలో సోమవారం పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి చేతుల మీదుగా మైనార్టీ సోదర సోదరీమణులకు రంజాన్ తోఫా ను పంపిణి చేశారు. తీర్థం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు ఎంబీఎస్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో వందమంది మైనారిటీలకు 21 రకాల నిత్యావసర వస్తువులతో కూడిన కిట్ ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా పంపిణీ చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా తోఫాను అందించడం చాలా ఆనందంగా ఉందని, దాత మహబూబ్ బాషా కుటుంబీకులను ఆయన అభినందించారు. అదేవిధంగా అక్కడి మైనారిటీ సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్ గౌడ్, సుబ్రహ్మణ్యం శెట్టిలతో పాటు తీర్థం పంచాయతీ నాయకులు గోవిందస్వామి, శీనా విశ్వనాథ్, రమేష్, రహంతుల్లా, నిజాం, నదీం మురళీ, కృష్ణప్ప, వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండ మన జగనన్నే: పూజిత

నెల్లూరు మార్చి 9 (జన సంఘర్షణ)

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, శాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో సనత్ నగర్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి మహిళా నాయకురాళ్లు వైఎస్ఆర్సీపీ వెంకటగిరి నియోజకవర్గం పరిశీలకురాలు కోడూరు కల్పలతా రెడ్డి, వైఎస్ఆర్ సీపీ జోనల్ మహిళా అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరీ, వైయస్సార్ సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు సునంద లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత. మహిళల ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్న, మహిళా నేతలు. మహిళలకి సముచిత స్థానాలు కల్పించిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి. జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్లు తీసుకువచ్చి, దిశ యాప్ ద్వారా మహిళలపై జరిగే అఘాయిత్యాలు, అన్యాయాలు, దాడులను అరికట్టారు. చంద్రబాబు పాలనలో మహిళలకు రక్షణ కరువు, గంజాయి మద్యం ఏరులై పారుతుంది. రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒకచోట మహిళలపై దాడులు, అఘాయిత్యాలు, దౌర్జన్యాలు, జరుగుతూనే ఉన్నాయి. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షం చంద్రబాబు పాలనలో దుర్భిక్షం. కూటమి పాలనలో మహిళలు ధైర్యంగా బయట తిరగలేకపోతున్నారు. రాష్ట్రంలో గంజాయి, మద్యం వల్ల యువత పెడదారి పడుతున్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసం చేశాడు. **పూజితమ్మ కామెంట్స్:** అధికారంలో ఉన్న కూటమి నాయకురాళ్ళు మొక్కుబడిగా ఒకరోజు మహిళా దినోత్సవం జరుపుకుంటే, వైఎస్ఆర్ సీపీ మహిళా నాయకురాళ్ళు మూడు రోజులు ఘనంగా జరుపుకుంటున్నాము అంటే అది జగనన్న నాయకత్వంలో సాధ్యపడింది. సాధారణ మహిళనైన నేను జగనన్న ఇచ్చిన ధైర్యంతో రాజకీయాల్లోకి వచ్చి, ఈ రోజు మీ ముందుకు నిలబడి మాట్లాడగలుగుతున్నాను. మా కుటుంబం, మేము ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అండగా నిలిచి, భరోసా కల్పించిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాము. జగన్మోహన్ రెడ్డి మహిళల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు అవి చెప్పాలంటే ఒక రోజు సరిపోదు. నాడు – నేడు పథకం ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చి, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను జగనన్న తీర్చిదిద్దారు. నేను గతంలో జగనన్న చేసిన అభివృద్ధిని చూశాను, నేడు కూటమి నాయకులు చేసే అరాచకాలు చూస్తున్నాను. చిన్నపిల్లలు ధైర్యంగా పాఠశాలలకు వెళ్లే పరిస్థితి కుటమి పాలనలో లేదు. చిన్న పిల్లల మీద, మహిళల మీద అఘాయిత్యాలు,



దాడులు, దౌర్జన్యాలు, చేస్తుంటే కూటమి ప్రభుత్వం వాటిని కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు అమ్మ ఒడి పథకం ద్వారా జగనన్న15 వేల రూపాయలు అందజేశాడు. కూటమి పాలనలో తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డకు 15000 ఇస్తానని చెప్పి, రాష్ట్రంలో 40 శాతం మందికి తల్లులకు ఇవ్వకుండా చంద్రబాబు తీరని ద్రోహం చేశాడు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఓట్లు వేయించుకున్న చంద్రబాబుఇవ్వకుండా మోసం చేశాడు. నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు చొప్పున ఇస్తానంటూ నిరుద్యోగులను వంచన చేసిన ఘనుడు చంద్రబాబు. కూటమిపాలనలో అభివృద్ధి శూన్యం, అక్రమ కేసులు ఘనం. కూటమి నాయకులు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం, బెదిరింపులకు పాల్పడుతున్నారు, తప్ప అభివృద్ధి ఊసే లేదు. కూటమి పాలకులు మా మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, నోటీసులు పంపి భయ పెట్టాలని చూసినా, భయపడే ప్రసక్తే లేదు. కూటమి నాయకుల చేస్తున్న అన్యాయాలు, అక్రమాలను, ఎండగడుతూ ఉంటాం, ప్రజలకు అండగా నిలిచి పోరాడుతా. కూటమి నాయకులు పదవుల కోసం పాకులాట లో ఉన్న శ్రద్ధ, ప్రజలను పట్టించుకోవడంలో లేదు. ప్రజల కోసం పనిచేసే చిత్తశుద్ధి, కూటమి ప్రభుత్వానికిలేదు. నా తుది శ్వాస ఉన్నంతవరకు జగన్మోహన్ రెడ్డి వెంటే ఉంటా ఆయన కోసమే పని చేస్తా. రాబోయే ఎన్నికల్లో మహిళలందరూ జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలిచి, మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవడం మన అందరి బాధ్యత. పార్టీకి ఎల్లవేళలా విధేయుడుగా పనిచేసిన శాసనమండలి సభ్యులు గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మురళి అన్నకు మహిళలందరూ సంపూర్ణ ఆశీస్సులు అందించండి. మహిళా దినోత్సవానికి నన్ను ఆహ్వానించిన మేరిగ మురళి అన్నకు, మహిళా నేతలకు నా ధన్యవాదాలు అని కాకాణి పూజిత అన్నారు.

## రాష్ట్రంలో రెండో స్థానంలో చిత్తూరు జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధిలో ఉన్నది

- **2,250 బస్సులు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది**
- **రాష్ట్రంలో స్త్రీ శక్తి అమలులో భాగంగా 45 కోట్ల మంది మహిళా ప్రయాణికులు లబ్ది పొందారు**
- **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను జిల్లా అధికారులు నిరుపేదలకు అందించవలసిన భాధ్యత మీదే**
- **మామిడి పంటను రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సబ్సిడీ రూపంలో 185 కోట్ల రైతుల ఖాతాలకు జమ**
- **రాష్ట్ర రవాణా శాఖ. జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

చిత్తూరు, మార్చి 9 (జన సంఘర్షణ)

చిత్తూరు జిల్లా సమగ్రాబివృద్ధికిప్రజాప్రతినిధులతో అధికారులు అందరూ సమన్వయంతో ముందుకు వెళ్ళి అబివృద్ధి పథం లో నిలుపుదామని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రవాణా, యువజనసర్వీసులు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి మండల సమావేశం ముఖ్యఅతిథిగా ఇన్చార్జి మంత్రివర్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పూతలపట్టు ఎమ్మెల్యే కే మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే జగన్ మోహన్ , జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్, డిఆర్ఓ కే మోహన్ కుమార్, అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు, డిసిసి సి బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డినగర మేయర్ అముద, చూడ చైర్మన్ కటారి హేమలత, వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ తదితరులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పలు ముఖ్యమైన అంశాలను సమావేశంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పూతలపట్టు లోని ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్లో ప్రస్తుతం పదో తరగతి వరకు మాత్రమే విద్య అందుబాటులో ఉందని, మంచి ఫలితాలు వస్తున్న నేపథ్యంలో ప్లస్ వన్, ప్లస్ టూ తరగతులను కూడా ప్రారంభించేందుకు ప్రభుత్వం సానుకూలంగాస్పందించిందని తెలిపారు. అందుకు అవసరమైన సౌకర్యాల కోసం హాస్టల్ భవనం పై అదనంగా ఒక అంతస్తు నిర్మించాలని అధికారులను కోరారు. అందుకు జడ్పీ సీఈఓ పర్యవేక్షణలో పరిశీలించి జడ్పీ నిధులను వాడుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే బంగారుపాలెం మండలంలోని బీసీ బాలికల హాస్టల్ ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతోందని, ఆ భవనం చాలా పాతదిగా ఉండి ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. అక్కడ చదువుతున్న 74 మంది బాలికల కోసం శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని కోరారు.



అవసరమైతే జడ్పీ నిధులు లేదా ఇతర నిధుల ద్వారా భవనం నిర్మాణం చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఎక్కువగా వస్తున్న ప్రజా ఫిర్యాదుల్లో సుమారు 70 నుంచి 80 శాతం వరకు రెవెన్యూ శాఖకు సంబంధించినవని సమావేశంలో ప్రస్తావించారు. ముఖ్యంగా ఫ్రీ హోల్డ్, డీకేటీ పట్టాలకు సంబంధించిన సమస్యలు చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. గతంలో సుమారు ఒక లక్షా డెబ్బై ఐదు వేల ఎకరాల భూమిని ఫ్రీహోల్డ్ చేసినప్పటికీ ప్రస్తుతం ఆ పాలసీపై స్పష్టత లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీనిపై త్వరగా నిర్ణయం తీసుకునిరిజిస్ట్రేషన్లు తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో 22ఎ కేసులు ఎక్కువగా లేకపోయినా డీకేటీ భూములకు సంబంధించిన సమస్యలు మాత్రం అధికంగా ఉన్నాయని వివరించారు. కుప్పం నియోజకవర్గంలో సుమారు 40 శాతం, జీడి నెల్లూరు ప్రాంతంలో 35 నుంచి 40 శాతం వరకు డీకేటీ భూములు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ప్రతి మూడు లేదా నాలుగు నెలలకు ఒకసారి జిల్లా అభివృద్ధి మండలి సమావేశాలు నిర్వహించి ప్రజాసమస్యలను సమీక్షిస్తున్నామని చెప్పారు.వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వ్యవసాయం, హార్టికల్చర్, పశుసంవర్ధక రంగాల్లో రైతులకు అందుతున్న సబ్సిడీ పథకాలు మరింత సమర్థంగా అమలు చేయాలని సూచించారు.గ్రామీణాభివృద్ధిరోడ్లు, పాఠశాలల మరమ్మతులు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, గృహనిర్మాణ పథకాలు వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. బ్యాంకులు రైతులకు పశు సంవర్ధక రుణాలు ఇవ్వడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తోందని మంత్రితెలిపారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు.గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ ద్వారా ఈ సంవత్సరం ఇప్పటివరకు 1,13,433 కుటుంబాల నుండి 1,71,343 మంది వేతన దారులకు ఉపాధి కల్పించడం జరిగింది. వేతనాల కింద 133.60 కోట్లు చెల్లించడం, సామాగ్రి ఖర్చు 80.87 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. గ్రామీణ జీవనోపాధి లేని కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం గురించి స్థిరమైన జీవనోపాధి వనరులైన వ్యవసాయం, ఉద్యానవన, పట్టు పెంపకం మరియు పశువులు గొర్రెలు మేకలు మరియు కోళ్ల షెడ్ల నిర్మాణం శాశ్వత పశుగ్రాశం పెంపకం అందిస్తున్నామన్నారు. ఉద్యాన సాగుకు సంబంధించి 26 92 ఎకరాల భూమిలో 17 96 మందికి పనులు మంజూరు చేయగా ఇప్పటివరకు 1697 మంది రైతుల భూములలో 2457 ఎకరాలలో మొక్కలు నాటడం జరిగింది. చిత్తూరు జిల్లాలో "స్త్రీ శక్తి పథకం" ప్రస్తుతం 4 డిపోల పరిధిలో అమలు చేయబడుతోంది. ఈ పథకం ద్వారా 94 రూట్లలో 224 బస్సులు సేవలు అందిస్తున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 1.30 కోట్లు మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణం చేశారు.దీని ఫలితంగా మహిళలకు మొత్తం 50.06 కోట్లు ఆర్థిక లాభం (సేవింగ్స్) కలిగింది.గత 6 నెలల కాలములో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమ వివరములు. త్రాగు నీటి సరఫరా పట్టణములో 4.20 ఎం.ఎల్.డి. నీరు (ఏ 70 ఞాజణ) అవసరమై వుండగా 200 పవర్ బోర్డు ద్వారా 4. 10 ఎం. ఎల్.డి నీటిని రెండు రోజులకు ఒక్కసారి సరఫరా చేస్తూ ప్రతి ఒక్కరికి 69 ఎల్పిసిడి రక్షిత మంచి నీటిని సరఫరా చేయడము జరుగుతుంది.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పి జి ఆర్ ఎస్ ద్వారా మొత్తం 20 వేల ఫిర్యాదులు అందాయని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 33 రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, అందుతున్న ఫిర్యాదులలో దాదాపు 70 శాతం దారి సమస్య, డికెటి భూముల సమస్య, మ్యుటేషన్, గ్రామ నత్తం, ప్రభుత్వ భూముల ఆక్రమణ, రీ సర్వే సమస్యలు వంటి రెవెన్యూ సమస్యలు అందుతున్నాయన్నారు. రెవిన్యూ సమస్యలను గ్రామ సభల ద్వారా తహసీల్దార్లు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించడానికి ఆస్కారం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదుల నివేదికలను రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, సెక్రటరీ, సిసిఎల్ఏ నుండి తరచూ సమీక్షిస్తూ పర్యవేక్షించడంజరుగుతుందన్నారు. జిల్లాలో వివిధ సంక్షేమ వసతి గృహాలను మౌలిక వసతులు కల్పించినందుకు సుమారు ఐదు కోట్ల రూపాయలు నిధులు మంజూరు కొరకు ప్రభుత్వానికి నివేదికలు అందజేయడం జరిగింది పేర్కొన్నారు.

## విబి రాంజీ చట్టంతో ఉపాధి కూలీలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు

- **జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

చిత్తూరు, మార్చి 9 (జన సంఘర్షణ)



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విబి రాంజీ చట్టం ద్వారా ఉపాధి కూలీలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విబి రాంజీ లో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 125 రోజులు పని కల్పించాలని దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 125 రోజుల వి.బి రాంజీ పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిఅవకాశాలను మరింతగా విస్తరించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న విబి రాంజీ చట్టం పరిధిలో 125 రోజుల పనులు చేసుకోవచ్చన్నారు. ఉపాధి కూలీలు స్థిరమైన ఉపాధి కల్పించడం, గ్రామాల అభివృద్ధికి తోడ్పడడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. 125 రోజుల పనిదినాల అమలు ద్వారా గ్రామీణ కుటుంబాలకు మరింత ఆదాయం లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మండల స్థాయిఅధికారులు, సిబ్బంది ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయాలని, గ్రామస్థులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో పోస్టర్లు ప్రదర్శించి ప్రజలకు సమాచారం చేరవేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో పిడి రవికుమార్అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధుని సేవలో నారా గిరీష్

కాణిపాకం మార్చి 9 (జన సంఘర్షణ)



చంద్రగిరిమాజీ ఎమ్మెల్యే నారా రామమూర్తి నాయుడు తనయుడు నారా గిరీష్ సోమవారం కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు,స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

నెల్లూరు జిల్లా మార్చి 9 (జన సంఘర్షణ)



స్థానిక ఏ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సోమవారం స్పోర్ట్స్ మీట్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ల సౌజన్యంతో స్పోర్ట్స్ మీట్ ప్రారంభంమైనది. ఈ కార్యక్రమాన్ని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ శంకరయ్య, అసిస్టెంట్ కమిషనర్ పి.దయాసాగర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ. శ్రీనివాస నాయుడు, డిపో మేనేజర్ ఖాజా ముద్దీన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జగదీశ్వర్ రెడ్డి, ఎస్‌హెచ్ఓ ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, జూనియర్ అసిస్టెంట్ జి.శ్రీధర్ సమక్షంలో నిర్వహించబడింది. ఈ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం సోమవారం ఏ.సి.సుబ్బారెడ్డి స్టేడియంలో ఘనంగా ప్రారంభమై మార్చి 11 వ తేదీ వరకు జరుగుతుంది.

## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ

పలమనేరు, మార్చి 9 (జన సంఘర్షణ) :



స్థానిక శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ గందోడి మంజునాథ్, సభ్యులు ఎంటిఆర్ ప్రసాద్, రెడ్డప్ప, బాబు, వీరప్ప తో పాటు సభ్యులు పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని వడ్డించారు. ఆలయానికి విచ్చేసిన వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కుమార్ గురుకుల్, భక్తులు పాల్గొన్నారు.

## యూత్ అధ్యక్షుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**శంకరపట్నం జన సంఘర్షణ**



మండల పరిధిలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడు ఎడ్ల రాజు ఇటీవలన ఆరోగ్యంతో మృతి చెందాగా సోమవారం కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంజాల వెంకటేశం,శ్రీనివాస్,ఎడ్ల శివ మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు రూ.50 వేల కోట్లు కేటాయించాలి.

**బీసీ డిక్లరేషన్ అమలుపరచాలి**

**జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలో బీసీ హక్కుల సాధన సమితి**






**హనుమకొండ జన సంఘర్షణ**

ఈనెల 20వ తేదీన రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే బడ్జెట్లో బీసీల సంక్షేమానికి అభివృద్ధికి 50 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. హను మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ 1930 నుండి నేటి వరకు కులగణనలో బీసీ జనాభా లెక్క తేల్చందున బహుజనులు అన్ని రంగాల్లో అవకాశం కోల్పోయారని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా వెనుకకు నెట్టివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలైన ఎన్నికలైనా 42 శాతం రిజర్వేషన్ నిర్ణయించిన తర్వాతనే జరపాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన వాగ్దానాలను అమలు జరపకుంటే బీసీల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు .కేంద్ర ప్రభుత్వం దేశ జనగణనలో కులగణన కచ్చితంగా జరిపి తీరాలని,జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభలలో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని ,మహిళా రిజర్వేషన్లలో బిసి కోటా నిర్ణయించాలని లేనిచో దేశ వ్యాప్తంగా బీసీ ఉద్యమాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహా బీసీ రక్షణ చట్టం తెచ్చి అమలు జరపాలని, రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులన్నింటిలో బీసీలకు 50 శాతం కేటాయించి అభివృద్ధిలో బహుజనులను భాగస్వాములు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,బి సి హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కుంటి రాజేందర్, జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్ ,పొనుగోటి రామ్ గోపాల్ చారి ,పూజారి అమృత ,పూజారి నరేందర్ ,సుతార్ అన్వేష్ ,సుతారి మహేష్, సుర పద్మ ,కస్తూరి ,రజిత , మడికొండ శిరీష ,వైనాల సుమలత ,చామల రాణి ,బోయ దీప, కళ్యాణి, శివరాత్రి నరసింహ రాజు, పల్లపు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ ద్యాగ గంగాధర్

**వెంకటాపూర్ ఎక్స్ రోడ్ గ్రామ ప్రజలకు చేరువలో రేషన్ బియ్యం పంపిణీ.**

**రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ ద్యాగ గంగాధర్**



**కోరుట్ల జన సంఘర్షణ:**

కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సమయం లో ఇచ్చిన మాట ప్రకారం వెంకటా పూర్ గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ వెంకటాపూర్ గ్రామంలో ఎక్స్ రోడ్ వద్ద నివసిస్తున్న 250 కి పైగా కుటుం బాలకు రేషన్ బియ్యాన్ని ఎక్స్ రోడ్డు వద్ద గల సర్పంచ్ ఇంటి ఆవరణలో సోమవారం రేషన్ బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్లుగా వెంకటాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద నివసిస్తున్న కుటుంబాలకు రేషన్ బియ్యం తీసుకోవాలంటే రెండు కిలోమీటర్లు గ్రామంలోకి వెళ్లాల్సిం దేనని, ప్రజల ఇబ్బందులు కళ్లారా చూసానని ఇకపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికే ఎక్స్ రోడ్ వద్ద నివసిస్తున్న కుటుంబాలకు తన ఇంటి వద్ద రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇక మీదట ప్రతినెల తమ ఇంటి వద్ద రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని వెంకటాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద నివసిస్తున్న ప్రజలు ఊర్లోకి వెళ్లాల్సిన అవసరం లేదని, ఊర్లో నివసిస్తున్న ప్రజలకు యధావిధిగా అక్కడే బియ్యం పంపిణీ జరుగుతుందని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ బియ్యం లబ్ధిదారులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ద్యాగ గంగాధర్ తో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ కటుకం రాజేష్ నేత, వార్డు సభ్యులు ఓరుగంటి సతీష్, రేషన్ పంపిణీ దారులు కటకం రాజేష్, లబ్ధిదారులు ఎనుగందుల రమేష్, కట్ట వెంకటేశం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు....

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**అన్నపురెడ్డిపల్లి జన సంఘర్షణ**

మనకోసం మనం అంటు యువత ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు నడుంబిగిం చారు. మండల పరిధిలోని బూర్గుగూడెం (రామ్ నగర్) గ్రామంలో సుమారు 40 మంది యువకులు కలసి మనకోసం మనం యూత్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. బూర్గుగూడెం(రామ్ నగర్) గ్రామంలో గత కొన్ని రోజులు క్రితం అనారోగ్యంతో మృతి చెందిన బాల్ద సుబ్బారావు, కుటుంబానికి 50 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మన కోసం మనం యూత్ ఫౌండేషన్ వారికి మృతుడు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీసరస్వతి శిశు మందిర్ ఉప్పల్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

**-విద్యతో పాటు విలువల బోధనకు ప్రాధాన్యం ప్రముఖుల అభిప్రాయం**





**ఉప్పల్ జన సంఘర్షణ :**

ఉప్పల్ ప్రాంతంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలు,వివిధ వేషధారణలతో చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యతో పాటు మంచి నైతిక విలువలు, పెద్దల పట్ల గౌరవం,దేశ సంస్కృతి సంప్రదాయాల పట్ల అభిమానం పెంపొందించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఇలాంటి విద్యా సంస్థలు సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన వేలాది మంది విద్యార్థులు మంచి మార్గంలో పయనిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ మరియు దేశభక్తి భావనలను పెంపొందించడం ఈ విద్యాసంస్థ ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు, సరస్వతి విద్యా పీఠం ప్రాంత సహకార దర్శి అర్ధ చంద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, నాగప్రశాంతి, మాజీ ప్రజా అభియోగాధికారి దుబ్బ లక్ష్మారెడ్డి,గోనె ప్రభాకర్ రెడ్డి, జెట్ట సుధాకర్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల అధ్యక్షులు అంకన్నగారి మాధవ రెడ్డి, గౌరవ అధ్యక్షులు అంజి రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, కోశాధికారి ఉపోజి బలవంత చారి మరియు ఇతర కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలు చేసి ప్రేక్షకులను అలరించారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ వారిని మరింత ఉన్నత స్థాయికి చేరాలని అతిథులు ఆశీర్వదించారు. కార్యక్రమం చివర్లో పాఠశాల యాజమాన్యం అతిథులకు కృతజ్ఞతలు తెలియజేసింది.

## ప్రభుత్వ అసైండ్ భూములను రక్షించి పేదలకివ్వాలి

**వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్**



**హనుమకొండ జన సంఘర్షణ:**

హనుమకొండ జిల్లా అయినవోలు మండలం వెంకటాపూర్ గ్రామ రెవెన్యూ శివారు సర్వే నంబర్ 324 లో గల ప్రభుత్వ అసైన్మెంట్ భూమిని ఆక్రమించుకున్న వారిని కఠినంగా శిక్షించాలని, ఆక్రమణదారుల అక్రమ పట్టాలను రద్దు పరచి గ్రామంలోని నిరుపేదలకు అట్టి భూమిని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామానికి సంబంధించిన నిరుపేదలతో, లబ్ధిదారులతో ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోరాట కమిటీ నాయకుడు మాదాసి యాకోబు ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి కె. లక్ష్మణ్,జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టెపాక రవిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 1994 లోనే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు అసైన్మెంట్ కమిటీ ద్వారా 121.27 ఎకరంల సీలింగ్ భూమిని 73 మంది పేదలకు అసైన్డ్ చేసి ఉండగా అంటే అసైన్మెంట్ భూమిని అసైనిదారుడు తప్ప ఇతరులు ఎవరు స్వాధీనపర్చుకోవడానికి వీలు లేదని, అట్టి భూమిని కొనడానికి అమ్మటానికి కూడా వీలు లేదని చట్టం చెబుతున్నప్పటికీ ఇట్టి భూమిని ధనవంతుల పేరుట అధికారులు పట్టా పాస్ పుస్తకాలు జారీ చేసి ఉన్నారని, సుమారు 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ అసైన్డ్ భూమి నేడు కబ్జాదారుల చేతుల్లో ఉన్నదని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. గత 20 సంవత్సరాలుగా అదే గ్రామానికి చెందిన దళితులు ఇతర నిరుపేద కుటుంబాల వారు అట్టి భూమి కోసం అనేక విధాలుగా ప్రభుత్వాన్ని విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోగా ధనవంతులకు ఎట్లా పట్టాలు చేస్తారని ఈ సందర్భంగా నాయకులు ప్రశ్నించారు అత్యంత విలువైన ఈ భూమిని పలుకుబడి కలిగిన ఒక వ్యక్తి తన రాజకీయ అండదండలతో పొందటం చాలా నేరమని అన్నారు. తక్షణమే అట్టి అక్రమ పట్టాలను రద్దు పరచాలని, ఆక్రమణదారులకు సహకరించిన వారిపై – ఆక్రమణదారుపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకొని గ్రామంలోని భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంలో అధికారులు త్వరితగతిన చర్యలకు పూనుకోక పోతే అదే గ్రామంలోని పేదలను సమీకరించి అట్టి భూములపై ప్రత్యక్ష పోరాటానికి వెనుకాడబోమని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కలెక్టరేట్ ముందు జరిగిన ఈ ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు ఇదే విషయంపై వినతి పత్రం ఇచ్చి మాట్లాడారు. కలెక్టర్ ఇతర అధికారులు సానుకూలంగా స్పందించినప్పటికీ త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు కలెక్టర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మునిగాల బిక్షపతి, సీనియర్ నాయకులు మోతలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి వెంకటరాజం,బొట్టు బిక్షపతి, అలవాల రాజు, జూకంటి పద్మ, మాదాసు సుధాకర్, కోటి, ఎడ్ల యాకన్న, సింగారపు చందు, హనుమకొండ కోమల, మచ్చ ఎల్లమ్మ, మాదాసు రజిత, అపర్ణ తదితరులతో పాటు గ్రామ పేద కూలీలు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు మార్చే అతిపెద్ద ప్రాజెక్ట్ యూజీడీ

- **వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
- **రూ.5257 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి పరిపాలన అనుమతి..**
- **రెండేళ్లలోనే భారీ అభివృద్ధి పనులు పూర్తి చేశాం**
- **బాణసంచా పేల్చి సంబరాలు చేసిన కాంగ్రెస్ నేతలు..**



**హనుమకొండ జన సంఘర్షణ:**

ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు మార్చే అతిపెద్ద ప్రాజెక్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి,డిసిసి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని అన్నారు. ఇది ఒక్కరి కృషి కాదని, ప్రజల ఆశీస్సులు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి ఫలితమని తెలిపారు. గతంలో ఎంతోమంది నాయకులు రాజకీయ స్వలాభాల కోసం మాత్రమే పనిచేశారని, కానీ అభివృద్ధి విషయంలో మాత్రం ప్రజలను నిరాశపరిచారని విమర్శించారు. వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని గత పాలకులు ఎన్నోసార్లు చెప్పినా ఆచరణలోకి తీసుకురాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు. వరంగల్ త్రినగరికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మామునూరు విమానాశ్రయం ఏర్పాటు, నగర మాస్టర్ ప్లాన్ అమలు వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 5257.20 కోట్ల నిధులను కేటాయిస్తూ జీఓ నెంబర్ 322 ద్వారా పరిపాలన పరమైన అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధమైందని, క్షేత్ర స్థాయిలో ప్రముఖ సంస్థ ద్వారా పూర్తి ప్రణాళికతో తయారు చేయించినట్లు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇది అతిపెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్లలోనే అనేక కీలక అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు వేగంగా భూసేకరణ చేపట్టి రూ. 309 కోట్లకు పైగా నిధులు కేటాయించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు అనవసర విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. “ఊర్లో పెళ్లికి కుక్కల అరుపులు అన్నట్లు” వారి వ్యాఖ్యలు ప్రజల్లో ప్రాధాన్యం పొందవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభిస్తే వాటిని చూసి ఇతర పార్టీలు పాలాభిషేకాలు చేసుకోవడం విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 20 కోట్ల నిధులు మంజూరు చేసి భూములను సేకరించి ఫ్యాక్టరీ నిర్మాణానికి కేటాయించినట్లు గుర్తుచేశారు. రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న అనేక హామీలను గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయలేకపోయాయో చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ మొద్దు నిద్రలో ఉండి ఇతరులు చేసిన పనులను తామే చేసినట్టు చెప్పుకుంటుందని విమర్శించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అనేక చట్టాలకు ముందుండి మద్దతు ఇచ్చిన ఘనత కూడా అప్పటి పాలకులదేనని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టును ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత కాలపట్టికతో అమలు చేసి పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా విభజించడం వల్ల అభివృద్ధి కొంత వెనుకబడిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల నాయకులు చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. గత పదేళ్లలో వారు తెచ్చిన నిధులు ఎన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో తెచ్చిన నిధులు ఎన్ని అన్నది ప్రజల ముందు చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో ఏ టెండర్ ప్రక్రియలోనూ అవకతవకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కమిషన్ల కోసం పనులను ఆలస్యం చేసే పరిస్థితి తమ పాలనలో లేదని స్పష్టం చేశారు. ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు వారికి జవాబుదారీతనంతో పనిచేస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వాలు జీఓలను పాంప్లెట్ల మాదిరిగా జారీ చేశాయని, కానీ తమ ప్రభుత్వం జారీ చేసిన ప్రతి జీఓ అమలు అయ్యేలా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. జిల్లా ప్రజల ఆశీస్సులతో కేవలం రెండేళ్లలోనే ఇంత అభివృద్ధి సాధ్యమైందని పేర్కొంటూ రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులకు జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు అందరూ హనుమకొండ జిల్లా కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..!

**- బాలానగర్ ఏసీపీ పింగళి నరేష్ రెడ్డి**

**బాలానగర్ జన సంఘర్షణ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బాలానగర్ పోలీస్ స్టేషన్లలో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మహిళా సాధికారత, భద్రత, సమాజంలో మహిళల పాత్రను గుర్తిస్తూ బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ నర్సింహా రాజు ఆధ్వర్యంలో మహిళా పోలీస్ అధికారులను బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో మహిళల పోలీసుల కృషిని, తెగింపును, నాయకత్వ లక్షణాలను, సమాజ రక్షణలో వారి నిబద్ధతను సామర్థ్యాన్ని అభినందిస్తూ ప్రశంసలు అందించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నర్సింహా రాజు మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావడం ఆనంద దాయకమని తెలిపారు. మహిళలు ధైర్యంగా, ఆత్మ విశ్వాసం తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ సరితా రెడ్డి, సిబ్బంది శ్వేత, స్వాతి, నావనీత, అంజలి, మాధవి, అరుణ, శ్రీదేవి, చంద్రకళ, జీఎంఆర్ మహిళా సిబ్బంది ఆనందంగా పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం | తెలుగు దినపత్రిక

మంగళవారం 10 మార్చి 2026


## సింగం భాస్కర్ ను సన్మానించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు



**జగిత్యాల జన సంఘర్షణ:**

నేతాజీ వోకేషనల్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ సింగం భాస్కర్ గత 38 సంవత్సరాలుగా విద్యారంగంలో చేస్తున్న కృషిని గుర్తించిన ఇంటర్నేషనల్ తమిళ్ కల్చరల్ యూనివర్సిటీ చెన్నై వారు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసిన సందర్భంగా వారిని అంగడి బజార్లో గల స్థానిక మార్కండేయ దేవాలయంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు చిట్ల గంగాధర్ అక్కినపల్లి కాశీనాథం లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఎలాంటి ఫీజులు తీసుకోకుండా కేవలము ప్రభుత్వం నుంచి వచ్చే స్కాలర్ షిప్ తోనే విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ ఉచితంగా వారికి కావలసిన పుస్తకాలను కూడా ఇస్తూ ప్రోత్సహించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వ వార్డ్ కౌన్సిలర్ అరవ లక్ష్మి కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గంగాధర్ కోశాధికారి (జిఆర్) కొక్కుల ప్రభాకర్ తునికి అంజన్న సిరిపురం గంగారం బొందుకూరి శ్రీనివాస్ ఇల్లెందుల పురుషోత్తం పెండెం గంగాధర్ ఎడమల వెంకట్ రెడ్డి వేముల దేవరాజం గౌరయ్య మల్యాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్దండలో విస్తృత పారిశుధ్య కార్యక్రమాలు

**కల్వకుర్తి జన సంఘర్షణ :**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా నాలుగో రోజు కార్యక్రమాలు కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పేరుకుపోయిన ఘన వ్యర్థాలను తొలగించడం, పల్లె ప్రకృతి వనం నిర్వహణ చేపట్టడం, అలాగే గ్రామంలోని ఇతర సామూహిక ప్రదేశాల్లో విస్తృత పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వీధులు, కాలనీలు, ఖాళీ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. పల్లె ప్రకృతి వనాన్ని శుభ్రపరిచి మొక్కల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రతకు సంబంధించిన పనులు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రతకు సహకరించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ బసన్మోని శ్రీను, వార్డు సభ్యులు గోసుల కొండయ్య, పాలది రంగనాథం, రేవల్లి రాజు, మారేపల్లి శ్రీను, ముదికొండ రమేష్, మసిగుండ్ల వెంకటేష్, బాదేపల్లి రమేష్, శేఖర్, పురుషోత్తం చారి, రాఘవ రెడ్డి పాల్గొన్నారు. అలాగే గ్రామ నాయకులు కొయ్యల పుల్లయ్య, రేవల్లి రాజు, చంద్రయ్య జాషువా, గ్రామ కార్యదర్శి గిరిగౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## మహిళా దినోత్సవ వేడుకల్లో రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ జన సంఘర్షణ:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామంతపూర్ డివిజన్ ఇందిర నగర్ పైల గాయత్రి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి,టీపీసీసీ ప్రతినిధి తాఫిక్,డివిజన్ అధ్యక్షులు రఫీక్ పాల్గొన్నారు,రజితపరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..అంతర్జాతీయ మహిళా దినోత్సవం (IWD) అనేది సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విభాగాలలో మహిళల విజయాలను గుర్తించి గౌరవించడానికి వార్షిక ప్రపంచ వేడుక .ఈ దినోత్సవం అనేక రంగాలలో మహిళల విజయాలను గుర్తించడానికి మరియు రూపం సమానత్వం కోసం వాదించడానికి అంకితం చేయబడింది,ఈ కార్యక్రమంలో అంబిక,సరిత,అంగల్ల పావని, రమ్య,ఉషా,ప్రవలిక, సంధ్యారాణి,మెంగ శోభ, అస్మా బేగం బేబీ, రాణి,ఆదినారాయణ గౌడ్, నామ్ రాజిరెడ్డి,అంగాల సందీప్,కేబుల్ అశోక్, మహమ్మద్,షకీల్,సూర్య, ఐకాన్ సుధాకర్,మహమ్మద్ నయీమ్,తోట శంకర్,అబ్దుల్ మతిన్,సాయి,కుమార్ గుప్తా, ప్రసాద్ పాండా కాలనీ వాసులు పాల్గొన్నారు,

## కాటమయ్య దేవాలయాన్ని దర్శించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ జన సంఘర్షణ:**



కుషాయిగూడలోని కాటమయ్య దేవాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే గారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు ,స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఏకాగ్రత తో చదవండి,ఎక్కువ మార్కులు సంపాదించండి

**కొత్తపల్లి సుప్రియ సైకాలజిస్ట్**

**అన్నపురెడ్డిపల్లి జన సంఘర్షణ**







అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలం లో సోమవారం మండల విద్యాశాధికారి ఉండేటి ఆనంద కుమార్, ఆధ్వర్యంలో మండలం లోని పదవ తరగతి విద్యార్థులందరికీ పరీక్ష సంసిద్ధత కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఎర్రగుంట, రాజాపురం, అన్నపురెడ్డిపల్లి, తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల బాలురు, తెలంగాణ గిరిజన అభివృద్ధి సంక్షేమ బాలికల పాఠశాల, కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి విద్యా సంస్థలలో చదువుతున్న 287 మంది విద్యార్థులకు పరీక్షల భయాన్ని దూరం చేస్తూ, మానసికంగా, శారీరకంగా ఎలా సిద్ధం కావాలో వివరించారు. ప్రముఖ సైకాలిజిస్ట్ సుప్రియ మాట్లాడుతూ ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, మొబైల్ ఫోన్ ను ఒక నెల రోజుల పాటు పక్కన పెట్టాలని చెప్పారు. మోటివేషనల్ స్పీకర్ సునీత మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక గోల్ ను సెట్ చేసుకొని ఆ లక్ష్యం దిశగా పయనించాలని తెలియజేశారు. పదవ తరగతి అనంతరం ఏ కోర్స్ లో జాయిన్ అవ్వాలో కూడా అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్రగుంట, మండల విద్యా వనరుల కేంద్రములో కెజిబీవీ పాఠశాలలో ఈ అవగాహన తరగతులు నిర్వహించారు. అనంతరం 287 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలను, స్కెలు, పెన్నులను అందజేశారు. ఈ అవగాహనా కార్యక్రమాలలో జిల్లా పరిషత్ పాఠశాలల ఇంఛార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ మహదేవన్, గాయం వెంకటేశ్వర్లు, సాంఘిక గురుకుల పాఠశాల నుండి బాలకృష్ణ, సుధాకర్, గిరిజన సంక్షేమ పాఠశాల నుండి ప్రిన్సిపాల్ చైతన్య, కేజీబీవీ పాఠశాల సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, CRP లు శిరీష, నాగమణి, తొలి అడుగు ఫౌండేషన్ సభ్యులు స్వాతి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలి.

**సైబర్ క్రైమ్ డీఎస్పి వెంకటరమణ**

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సింగ్ విద్యార్థినులకు సైబర్ నేరాల నివారణ పై అవగాహన కార్యక్రమం**

**జగిత్యాల జన సంఘర్షణ**









అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు సైబర్ భద్రతపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. మహిళలు, ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్ వంటి సమస్యలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని, సోషల్ మీడియా లేదా మెసేజింగ్ యాప్స్ ద్వారా అసభ్యకరమైన సందేశాలు పంపడం, వేధించడం, బెదిరించడం వంటి చర్యలు సైబర్ నేరాల పరిధిలోకి వస్తాయని వివరించారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఫేక్ సోషల్ మీడియా ప్రొఫైల్ల ద్వారా జరుగుతున్న మోసాలపై కూడా అవగాహన కల్పించారు. ఇతరుల పేరుతో నకిలీ ఖాతాలను సృష్టించి డబ్బులు అడగడం, వ్యక్తిగత వివరాలు సేకరించడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. విదేశాల్లో ఉద్యోగం, గిఫ్ట్ పంపిస్తున్నామని చెప్పి డబ్బులు అడిగే మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఫిషింగ్ లింకులు పంపించి డేటా దొంగిలించడం, ఓటీపీలు తీసుకోవడం వంటి సైబర్ మోసాల గురించి కూడా వివరించారు. సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్వర్డ్లు ఉపయోగించడం, ప్రైవసీ సెట్టింగ్స్ను సరిచేసుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్లైన్ నంబర్కు కాల్ చేయాలని, అలాగే ( https://cybercrime.gov.in ) వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే సమాచారం అందిస్తే మోసపోయిన డబ్బులను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినులు అడిగిన వివిధ సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ విద్యార్థినులతో సైబర్ క్రైమ్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. సైబర్ భద్రతపై అవగాహన పెంచేందుకు పోస్టర్ ప్రెజెంటేషన్ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ, దినేష్, టౌన్ ఎస్.ఐ సుప్రియా, కళాశాల సిబ్బంది, కళా బృంద సభ్యులు మరియు సుమారు 250 మంది నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు...

## నాచారంలో మహిళా దినోత్సవ వేడుకలో రజిత పరమేశ్వర్ రెడ్డి


**-కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట..!**

**-మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్ జన సంఘర్షణ**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి గారు అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సుమారు 50 శాతం వరకు రిజర్వేషన్లు కల్పించి పరిపాలనలో భాగస్వామ్యం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు,ఇదే కాకుండా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ స్వయం సంవృద్ధిని సాధించాలనే లక్ష్యంతో వారికి అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత ఇస్తున్నట్టుగా చెప్పారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. నాచారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు వసునూరి అహల్య ప్రకాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు రజితాపరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆశ వర్కర్లకు మరియు జిహెచ్ఎంసి సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం జరిగింది. డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్,జి కృష్ణా రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ హెచ్ ఆర్ మోహన్, విజయలత అశ్వత్థామ రెడ్డి, మహేష్ యాదవ్,సంతోష్ రెడ్డి, తుంగ తిరుపతి, సునీల్ రెడ్డి, ఉమా, భవానీ గౌడ్, సేవాదళ్ వెంకటేష్, ఫజియుద్దీన్, రఘు, ప్రేమ్ కుమార్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్ క్రాంతి, శంకర్ గౌడ్, బాలరాజు, నరేష్, సిహెచ్ నరేష్, రవి యాదవ్, ఎండీ యూసుఫ్,అశోక్ గౌడ్, శ్రీమంత్ గౌడ్, బాలరాజ్ గౌడ్, బాలు, ఫిరోజ్, రేవంత్, శ్రీనివాస్ రెడ్డి,నాచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు మరియు మహిళలు పాల్గొన్నారు,


# విలేకరులు కావలేను



తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న **జన సంఘర్షణ** దిన పత్రికలో పనిచేయుటకు జిల్లాల వ్యాప్తంగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గల వారికి ఆర్.సి. ఇంచార్జీలు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి, యువకులు కావలేను. సీనియర్లకు ప్రధాన్యత ఇవ్వబడును

వివరాలకు సంప్రదించండి **63050 26524**